
APTEL/25/A2326

# ప్రజలకి చేరువ
సామాన్యుడి ఆయుధం




సంపుటి : 1 సంచిక : 55 | 28-10-2025 | ఎడిటర్: కుమార్ | పేజీలు : 4 వెల 4 /-

Ongole I Srikakulam I Vizianagarm I Visakhapatnam I Rajahmundry I Kakinada I Elugu I Vijayawada I Guntur I Kurnool I Kadapa I Chittore I Warangal I Srikakulam I Hyderabad I Mehabubanagar

## ప్రతినెలా ఒక యుద్ధం ఆపుతా

థాయ్‌లాండ్, కంబోడియా దేశాల నాయకులు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సమక్షంలో కాల్పుల విరమణ ఒప్పందంపై సంతకాలు చేశారు.

తన పాలనలో కేవలం 8 నెలల్లో 8 యుద్ధాలను ముగించామని, త్వరలో పాకిస్తాన్-ఆఫ్ఘనిస్తాన్ ఘర్షణను కూడా పరిష్కరిస్తామని ప్రకటించారు



థాయ్‌లాండ్, కంబోడియా దేశాల నాయకులు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సమక్షంలో కాల్పుల విరమణ ఒప్పందంపై సంతకాలు చేశారు. డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ..తన పాలనలో కేవలం 8 నెలల్లో 8 యుద్ధాలను ముగించామని, త్వరలో పాకిస్తాన్-ఆఫ్ఘనిస్తాన్ ఘర్షణను కూడా మిగతా 2లో

## ఇంకెవరి దగ్గర ఈ క్షిపణి లేదు... విజయవంతంగా పరీక్షించాం

రష్యా 'బురవెస్నిక్' అణుశక్తి క్షిపణి పరీక్ష విజయవంతం

ఎలాంటి రక్షణ కవచాన్నైనా ఛేదించగలదని పుతిన్ ప్రకటన

ఈ క్షిపణిని త్వరలో మోహరిస్తామని వెల్లడి




ఉక్రెయిన్ యుద్ధం విషయంలో పశ్చిమ దేశాల నుంచి తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంటున్న రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సంచలన ప్రకటన చేశారు. అణుశక్తితో పనిచేసే 'బురవెస్నిక్' క్రూయిజ్ క్షిపణిని రష్యా విజయవంతంగా పరీక్షించినట్లు మిగతా 2లో

### పరకామణి వ్యవహారంలో
## నిందితులను వదిలిపెట్టం

పరకామణి వ్యవహారం లో నిందితులను వదిలిపెట్టమని తిరుమల తిరుపతి పాలక మండలి సభ్యులు భానుప్రకాష్ రెడ్డి హెచ్చరించారు. జగన్ హయాంలో కొంతమంది రాజకీయ నేతల అండదండలు చూసుకొని వేంకటేశ్వరస్వామి సొమ్ములు కాజేశారని ఆరోపించారు.



పరకామణి వ్యవహారం లో నిందితులను వదిలిపెట్టమని తిరుమల తిరుపతి పాలక మండలి సభ్యులు భానుప్రకాష్ రెడ్డి హెచ్చరించారు. జగన్ హయాంలో కొంతమంది రాజకీయ నేతల అండదండలు చూసుకొని వేంకటేశ్వరస్వామి సొమ్ములు కాజేశారని ఆరోపించారు. శ్రీవారికి భక్తులు కానుకగా ఇచ్చిన సొమ్మును కాజేసిన దొంగను పట్టుకోకుండా.. ఇంకొందరూ వ్యక్తులు కలిసి కాజేశారని మండిపడ్డారు. ఈ వ్యవహారంలో తనను, తన కుటుంబాన్ని టార్గెట్ చేశారని ఫైర్ అయ్యారు భానుప్రకాష్ రెడ్డి. పరకామణి వ్యవహారాన్ని ఏపీ ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుందని చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో దొంగలను పట్టుకుంటామని హెచ్చరించారు. అయితే, పరకామణి వ్యవహారం మిగతా 2లో

### 'బ్లూ బ్యాచ్' సమాజానికి ప్రమాదకరంగా మారిందనడంలో
## సందేహం లేదు

**గతంలోనే ఫ్యాక్ట్ చెక్ ద్వారా నిజాలు వెల్లడించాం**

**వైసీపీ అనుబంధ సోషల్ మీడియాపై మంత్రి లోకేశ్ తీవ్ర విమర్శలు**

**అది రాజకీయ పార్టీనా లేక నేరగాళ్ల ముఠానా**

ఫేక్ ప్రచారాలు చేసేవారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఆదేశం

ఇలాంటి వార్తలను ప్రజలు నమ్మవద్దు

పక్క రాష్ట్రం వీడియోను అరకులో జరిగిందంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారు


ఓ అంశంలో సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న ప్రచారంపై రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రిద నారా లోకేశ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

పొరుగు రాష్ట్రంలోని ఒక గురుకుల పాఠశాలలో 2023లో జరిగిన ఘటనకు సంబంధించిన వీడియోను, తాజాగా అరకులో జరిగినట్లు చిత్రీకరిస్తూ దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు.

ఇలాంటి ఫేక్ ప్రచారాలతో రాజకీయ లబ్ధి పొందాలనుకునే శక్తులు సమాజానికి అత్యంత ప్రమాదకరమని ఆయన 'ఎక్స్' ద్వారా హెచ్చరించారు.

"తప్పుడు ప్రచారం ఆధారంగా రాజకీయం చేద్దామనుకుంటున్న 'బ్లూ బ్యాచ్' సమాజానికి ప్రమాదకరంగా మారిందనడంలో సందేహం లేదు.

పక్క రాష్ట్రంలో ఒక గురుకుల పాఠశాలలో 2023 నాటి పరిస్థితికి సంబంధించిన ఒక వీడియోను తాజాగా అరకు లో జరిగినట్లు ఒక కథనం రాసి వైసీపీ అనుబంధ సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు.



ఈ ఫేక్ ప్రచారాన్ని ప్రజలు ఎవరూ కూడా నమ్మవద్దు. ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేసేవారిపై చర్యలు తీసుకోవలసిందిగా పోలీసులను వారిని కోరుతున్నాను" అని లోకేశ్ తన సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు.

ఓ అంశంలో సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న ప్రచారంపై రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పొరుగు రాష్ట్రంలోని ఒక గురుకుల పాఠశాలలో 2023లో జరిగిన ఘటనకు సంబంధించిన వీడియోను, తాజాగా అరకులో జరిగినట్లు చిత్రీకరిస్తూ దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇలాంటి ఫేక్ ప్రచారాలతో రాజకీయ లబ్ధి పొందాలనుకునే శక్తులు సమాజానికి అత్యంత ప్రమాదకరమని ఆయన 'ఎక్స్' ద్వారా హెచ్చరించారు. "తప్పుడు ప్రచారం ఆధారంగా రాజకీయం మిగతా 2లో

## కేశినేని చిన్ని పతనం ప్రారంభమైంది



- 'హైదరాబాద్‌లో టీడీపీ ఎంపీ చిన్ని పాపాలన్నీ రోడ్డెక్కేశాయ్'
- విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని పతనం ప్రారంభమైందని, గొడుగుపేట వెంకటేశ్వర స్వామి ఆలయ భూములు కాజేయాలని ప్రయత్నించారని వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని తెలిపారు.
- అప్పటి నుంచి చిన్నికి ఎదురుదెబ్బలు తగులుతున్నాయని ఆయన చెప్పారు.

విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని పతనం ప్రారంభమైందని, గొడుగుపేట వెంకటేశ్వర స్వామి ఆలయ భూములు కాజేయాలని మిగతా 2లో

## ఒకప్పుడు బాలకృష్ణ అభిమానిగా బ్యానర్లు మోసినోడు ఇప్పుడు చిత్రంగా ప్రవర్తిస్తున్నాడు




- జగన్ రెడ్డి ప్రవర్తనలో స్పష్టమైన తేడా కనిపిస్తోందన్న సోమిరెడ్డి
- అసెంబ్లీకి రాని వ్యక్తి రెండున్నర గంటలు ప్రెస్ మీట్ పెట్టాడని వ్యాఖ్యలు
- అన్నీ పచ్చి అబద్ధాలు చెప్పి రికార్డు సృష్టించాడని వ్యంగ్యం
- జగన్‌ను ఆసుపత్రికి తీసుకెళ్లి ట్రీట్‌మెంట్ ఇప్పించాలని సలహా

### లోతట్టు ప్రాంతాల ప్రజలను
## సురక్షిత ప్రాంతాలకు తరలించాలి

**అధికారులంతా అప్రమత్తంగా ఉండాలి**

ఆ మూడు రోజులు తీవ్ర గాలులు, ని అత్యంత భారీ వర్షాలు ఉంటాయి

రాష్ట్రానికి పొంచి ఉన్న 'మొంథా' తుపాను ప్రమాదం

విపత్తుల నివారణపై మంత్రి అనిత ఉన్నతస్థాయి సమీక్ష

ఈ నెల 27, 28, 29 తేదీల్లో అత్యంత భారీ వర్షాల సూచన

మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లవద్దని హెచ్చరిక జారీ



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 'మొంథా' తుపాను ప్రమాదం పొంచి ఉన్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. తుపాను సన్నద్ధతపై మిగతా 2లో

### అదే కర్నూలు బస్సు
## ప్రమాదానికి మూల కారణం

**ఇవి ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలే..**

బెంగుళూరు-హైదరాబాద్ జాతీయరహదారిపై జరిగిన బస్సు దహనం ఘటన ప్రమాదం కాదని ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలేనని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు. మిగతా 2లో




## రైతులు పత్తి పంటను సీసీఐ కేంద్రాల వద్దే అమ్మకాలు చేయాలి



- మద్దతు ధర పథకంలో సోయా చిక్కుడు, పెసర కొనుగోళ్లకు కేంద్రం అనుమతుల కోసం కేంద్ర ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని రాష్ట్ర అధికారులను వ్యవసాయ శాఖ తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు.
- రైతులు దళారులు దగ్గర మోసపోకుండా సీసీఐ వద్ద మాత్రమే పత్తి అమ్మకాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

మద్దతు ధర పథకంలో సోయా చిక్కుడు, పెసర కొనుగోళ్లకు కేంద్రం అనుమతుల కోసం మిగతా 2లో

### జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌కి తగిన
## బుద్ధి చెప్పాలి

**ఇచ్చిన హామీలు ఎందుకు నెరవేర్చడం లేదు**

**కాంగ్రెస్ నేతలు జాదు గాళ్లు అని దెప్పిపొడిచారు.**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ కి తగిన బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు హెచ్చరించారు.

కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఎందుకు నెరవేర్చడం లేదని ప్రశ్నించారు

రెండేళ్లలో కేసీఆర్ ని తిట్టడం తప్ప సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణకు ఏం చేశారని నిలదీశారు.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ గెలిస్తే తాము మోసం చేసినా తమకు ఓటు వేశారని.. ఆ పార్టీ నేతలు చెబుతారని ఎద్దేవా చేశారు మాజీ మంత్రి కేటీఆర్.

సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నికలో హామీలిచ్చి ఒక్క పైసా కూడా సీఎం రేవంత్‌రెడ్డి ఇవ్వలేదని ఫైర్ అయ్యారు.

ఓటు కోసం కాంగ్రెస్ నేతలు ప్రమాణం చేస్తారని.. ఆ తర్వాత పట్టించుకోరని ఎద్దేవా చేశారు.

మళ్లీ కేసీఆర్‌ని అధికారంలోకి తెచ్చుకోవటానికి.. జూబ్లీహిల్స్ నుంచే జైత్రయాత్ర ప్రారంభం కావాలని పిలుపునిచ్చారు మాజీ మంత్రి కేటీఆర్.

అన్ని మతాల వారిని, అన్నివర్గాల వారిని కాంగ్రెస్ మోసం చేసిందని ఆక్షేపించారు.



కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రజల కష్టాలు తగ్గాయని గుర్తుచేశారు. 20 వేల లీటర్ల వరకు ఉచిత మంచినీళ్లు, బస్తీ దవాఖానాలు, రూ.5 కే భోజనం, పింఛన్లు, రంజాన్ తోఫాతో పాటు అనేక పథకాలు అమలు చేశామని తెలిపారు. పేదలను కేసీఆర్ కడుపులో పెట్టుకొని చూసుకున్నారని అన్నారు.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ కి తగిన బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి మిగతా 2లో

## 8వేల కోట్లు 'హ్యామ్'ఫట్




- వెంటనే టెండర్లు రద్దుచేయాలి
- బీజేపీ ఎంపీలు స్పందించాలి
- కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ జరిపించాలి
- మాజీ మంత్రి వేముల డిమాండ్

రాష్ట్రంలో హ్యామ్ ప్రోగ్రాం పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం భారీ కుంభకోణానికి తెరలేపిందని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి ఆరోపించారు. హైదరాబాద్‌లోని తెలంగాణభవన్‌లో శనివారం ఎ మ్మెల్యేలు కల్వకుంట్ల సంజయ్, కాలేరు వెంకటేశ్, బీఆర్ఎస్ నేతలు కిశోర్‌గౌడ్, శ్రీధర్‌తో కలిసి మిగతా 2లో

# ప్రతినెలా ఒక యుద్ధం ఆపుతా

పరిష్కరిస్తామని ప్రకటించారు. ఇది తమ ప్రభుత్వం కేవలం 8 నెలల్లో ముగించిన 8 యుద్ధాల్లో ఒకటని వెల్లడించారు. అంటే సగటున ప్రతి నెలా ఓ యుద్ధాన్ని ఆపినట్లు లెక్క అని పేర్కొన్నారు.ప్రస్తుతం పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ మధ్య ఇటీవలే ప్రారంభమైన సంఘర్షణ మాత్రమే మిగిలి ఉందని ట్రంప్ అన్నారు. దానిని కూడా తాను త్వరలోనే పరిష్కరిస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు."నాకు ఇద్దరు తెలుసు. పాకిస్తాన్ ఫీల్డ్ మార్షల్, ప్రధాన మంత్రి ఇద్దరూ చాలా మంచి వ్యక్తులు. నేను ఖచ్చితంగా చెబుతున్నాను, దీన్ని కూడా త్వరలోనే పరిష్కరిస్తాను" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. "ఇది నా అభిరుచి అని చెప్పకూడదు, ఎందుకంటే ఇది చాలా తీవ్రమైన విషయం. కానీ నిజం చెప్పాలంటే, నేను దీనిలో మంచివాడిని. నాకు ఇది చేయడం ఇష్టం. అయితే ఈ పనిని ఐక్యరాజ్యసమితి చేయాలి, కానీ వారు చేయరు" అని డొనాల్డ్ ట్రంప్ అన్నారు.ట్రంప్ ఈ సందర్భంగా ఐక్యరాజ్యసమితిపై వ్యంగ్యాస్త్రాలు విసిరారు. "నేను ప్రసంగిస్తుంటే ఐక్యరాజ్యసమితి నా టెలిప్రాంప్టర్‌ను ఆపివేసింది. నేను టెలిప్రాంప్టర్ లేకుండా మాట్లాడవలసి వచ్చింది. వారు అలాంటి వాటిలో మాత్రమే మంచివారు. ఎస్కలేటర్ కూడా సరిగ్గా పనిచేయడం లేదు, ఆగిపోయింది. కానీ యూఎన్‌లో చాలా సామర్థ్యం ఉంది, వారు ఏదైనా చేస్తే బాగుండు. ఈ విషయంలో వారు మాకు ఎలాంటి సహకారం అందించలేదు" అని విమర్శించారు.డొనాల్డ్ ట్రంప్ ఆదివారం (అక్టోబర్ 26) మలేషియా చేరుకోవడంతో అతని ఐదు రోజుల ఆసియా పర్యటన ప్రారంభమైంది. జనవరిలో పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత ట్రంప్ విదేశాలలో ఇంత సుదీర్ఘంగా ఉండటం ఇదే మొదటిసారి. కౌలాలంపూర్‌లో ప్రారంభమయ్యే ఆసియాన్ సదస్సులో ట్రంప్ పాల్గొననున్నారు.ట్రంప్ సమక్షంలో థాయ్‌లాండ్, కంబోడియా నాయకులు విస్తరించిన కాల్పుల విరమణ ఒప్పందంపై సంతకం చేశారు.

### ఇంకెవరి దగ్గర ఈ క్షిపణి లేదు... విజయవంతంగా పరీక్షించాం

ఆదివారం వెల్లడించారు. ప్రపంచంలోని ఏ రక్షణ వ్యవస్థనైనా ఛేదించగల ఈ అస్త్రం త్వరలో సైనిక మోహరింపునకు సిద్ధమవుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ క్షిపణి పరీక్ష, గత వారం నిర్వహించిన అణు విన్యాసాలు.. అమెరికా సహా పాశ్చాత్య దేశాలకు రష్యా పంపుతున్న బలమైన సంకేతంగా అంతర్జాతీయ నిపుణులు విశ్లేషిస్తున్నారు.రాయిటర్స్ కథనం ప్రకారం, అక్టోబర్ 21న ఈ క్షిపణిని పరీక్షించారు. సైనిక దుస్తుల్లో ఉన్న పుతిన్.. ఉక్రెయిన్ యుద్ధాన్ని పర్యవేక్షిస్తున్న జనరల్స్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రష్యా సైనిక దళాల చీఫ్ ఆఫ్ జనరల్ స్టాఫ్ వాలెరీ గెరాసిమోవ్ మాట్లాడుతూ.. ఈ క్షిపణి పరీక్ష సమయంలో అణుశక్తితో ఏకధాటిగా 15 గంటల పాటు గాల్లో ప్రయాణించిందని, మొత్తం 14,000 కిలోమీటర్ల దూరాన్ని చేరుకుందని పుతిన్‌కు వివరించారు. ఈ క్షిపణికి దాదాపు అపరిమితమైన పరిధి ఉందని, దాని ప్రయాణ మార్గాన్ని అంచనా వేయడం అసాధ్యమని ఆయన తెలిపారు.నాటో దేశాలు 'ఎస్ఎస్‌సీ-ఎక్స్-9 స్కైఫాల్' అని పిలుస్తున్న ఈ బురవెస్ట్నిక్ క్షిపణి గురించి పుతిన్ మాట్లాడుతూ, "ఇది ప్రపంచంలో మరెవరి దగ్గరా లేని ఒక ప్రత్యేకమైన ఆయుధం. ఒకప్పుడు ఇలాంటి క్షిపణి తయారీ అసాధ్యమని మా నిపుణులే చెప్పారు. కానీ ఇప్పుడు కీలకమైన పరీక్షలు పూర్తయ్యాయి" అని అన్నారు.

# కేశినేని చిన్ని పతనం ప్రారంభమైంది

ప్రయత్నించారని వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని తెలిపారు.అప్పటి నుంచి చిన్నికి ఎదురుదెబ్బలు తగులుతున్నాయని ఆయన చెప్పారు. పేర్ని నానితో తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు టచ్‌లో ఉన్నారనే ఆరోపణలపై ఆయన స్పందించారు. కొలికపూడి శ్రీనివాసరావును తానెప్పుడూ కలవలేదన్నారు. ప్రస్తుతం చిన్నికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని పేర్ని నాని వ్యాఖ్యానించారుహైదరాబాద్‌లో టీడీపీ ఎంపీ చిన్ని పాపాలన్నీ రోడ్డెక్కేశాయని మాజీ మంత్రి పేర్నినాని ఎద్దేవా చేశారు. టీడీపీ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్,ఎంపీ కేశినేని చిన్ని వివాదంపై పేర్నినాని స్పందించారు.ఈ సందర్భంగా కేశినేని చిన్నికి పేర్నినాని స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ ను టీవీలో తప్ప నేనెప్పుడూ చూడలేదు.కేసినేని చిన్ని మునిగిపోతున్న నావ మాదిరి కనిపిస్తున్నాడు. జగ్గయ్యపేట,నందిగామలో ఇసుకను కూడా లాగేసుకున్నారు. దేవాదాయ భూముల్లో ఎగ్జిబిషన్ పెట్టి పీకల్లోతు మునిగిపోయాడు. హైదరాబాద్‌లో చిన్ని పాపాలన్నీ రోడ్డెక్కేశాయి'అని వ్యాఖ్యానించారు.

### ఒకప్పుడు బాలకృష్ణ అభిమానిగా

### బ్యానర్లు మోసినోడు ఇప్పుడు చిత్రంగా ప్రవర్తిస్తున్నాడు

టీడీపీ సీనియర్ నేత సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, వైసీపీ అధినేత జగన్ పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. జగన్ ప్రవర్తనలో స్పష్టమైన తేడా కనిపిస్తోందని, ఆయనకు వెంటనే వైద్యం చేయించాలని సలహా ఇచ్చారు. "జగన్ లో ఏదో తేడా కనిపిస్తోంది. భారతమ్మా.. వెంటనే ట్రీట్మెంట్ చేయించండి. జగన్ రెడ్డిలో నాకు ఏదో స్పష్టమైన తేడా కనిపిస్తోంది. ఒకప్పుడు నందమూరి బాలకృష్ణ అభిమానిగా ఆయన బ్యానర్లు, ఫ్లెక్సీలు మోసినోడు... ఇప్పుడు తాడేపల్లి ప్యాలెస్ లో కూర్చుని విచిత్రంగా వ్యవహరిస్తున్నాడు. దమ్ముంటే అసెంబ్లీకి రావాలి... కానీ ఆ దమ్ము లేదు. తాడేపల్లి ప్యాలెస్ లో కూర్చుని నోటికొచ్చినట్టు మాట్లాడుతాడు. రెండున్నర గంటలు ఆపకుండా అబద్ధాలతో ప్రెస్ మీట్ నిర్వహించే రాజకీయ నాయకుడు దేశంలోనే కాదు... ప్రపంచంలోనే ఉండరేమో! పబ్లిక్ మీటింగుల్లో ఒక గంట స్పీచ్ ఇచ్చే వారిని చూశాం కానీ... ఇలా ప్రెస్ పెట్టే వారిని ఎప్పుడూ చూడలేదు. అరగంట అసెంబ్లీలో కూర్చోలేని పెద్దమనిషి ప్రెస్ మీట్లో రెండున్నర గంటలు కూర్చుంటాడు. జగన్ రెడ్డిలో చాదస్తం పెరగడం కాదు... కచ్చితంగా ఏదో తేడా ఉంది. ఆపకుండా రెండున్నర గంటలు ఒక్క నిజం లేకుండా పచ్చి అబద్ధాలు మాట్లాడి రికార్డు సృష్టించాడు.కూటమి ప్రభుత్వం రాష్ట్రానికి ఏదైనా సాధిస్తే తన బ్లూ మీడియాలో వ్యతిరేకిస్తాడు... ఆ మరుసటి రోజు అది తెచ్చింది తానే అంటాడు. ఇలాంటి రాజకీయ నాయకుడిని గత 50 ఏళ్ల చరిత్రలో ఎప్పుడూ చూడలేదు. జగన్ రెడ్డి ఒక ప్రత్యేకమైన క్యారెక్టర్... తల్లి, చెల్లి ఆయనకు దూరంగా ఉన్నారు. కనీసం భారతమ్మ అయినా ఆసుపత్రికి తీసుకెళ్లి బ్రెయిన్ టెస్ట్ చేయించాలి. నాకైతే మాత్రం ఆయనలో ఏదో తేడా స్పష్టంగా కనిపిస్తోంది. వెంటనే మంచి ట్రీట్మెంట్ చేయించాలని నా సలహా" అంటూ సోమిరెడ్డి వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

# 8వేల కోట్లు 'హ్యామ్'ఫట్

ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇందిరమ్మ రాజ్యం స్కామ్‌లకు నిలయంగా మారిందని మండిపడ్డారు. హ్యామ్ రోడ్ల కుం భకోణంలో కాంగ్రెస్ బడా నేతల హస్తం ఉందని అనుమానం వ్యక్తంచేశారు. హ్యామ్ మాడల్ ద్వారా రోడ్లకు మహర్దశ పట్టబోతున్నదని డిప్యూటీ సీఎం, ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్ శాఖల మంత్రులు పచ్చి అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు.రూ. 27వేల కోట్లతో చేపట్టే ఈ ప్రాజెక్ట్ ఫేజ్ 1లో రూ. 17 వేల కోట్లు ఖర్చు చేస్తామని చెబుతున్నారని, ఇందులో రూ.8 వేల కోట్లు దండుకునేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు. అంచనాలను పెంచి ప్రజాధనాన్ని లూటీ చేసేందుకు ప్రణాళికలు రచించారని నిప్పులు చెరిగారు. హ్యామ్ ద్వారా 5,566 కి.మీ మేర రూ. 10, 547 కోట్లతో రోడ్లు నిర్మించేందుకు నిర్ణయించి టెండర్ నోటిఫికేషన్ ఆర్అండ్‌బీ ద్వారా 22న ఒక జీవో ఇచ్చారు. పంచాయతీరాజ్ శాఖలో 7449 కి.మీ రోడ్ల నిర్మాణానికి రూ. 6294 కోట్లతో ఈనెల 16న టెండర్లు పిలిచారు. మళ్లీ ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్ శాఖలు కలిపి రూ.17వేల కోట్లకు టెండర్లు ఆహ్వానించారు.మళ్లీ ఈ నెల 18న జీవో ఆర్టీ నంబర్ 477 ఆర్అండ్‌బీ శాఖ సీఆర్ఐఎఫ్ (సెంట్రల్ రోడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ ) కింద రాష్ట్రంలో రోడ్లు మంజూరు చేస్తూ ఇంకో జీవో వచ్చింది.. దీని ప్రకారం 31 పనులు సింగిల్ లేన్ నుంచి డ బుల్‌లేన్‌గా మార్చేందుకు 409 కి.మీకు రూ. 721 కోట్లు ఖర్చవుతాయని పరిపాలన అనుమతులు ఇచ్చారు.. అంటే సింగిల్ లేన్ నుంచి డబుల్‌లేన్‌గా మార్చేందుకు కి.మీకు 1.75 కోట్లు ఖర్చవుతున్నాయి.

# రిజర్వాయర్ మరమ్మత్తులు పనులను చేపట్టిన నీటి సంఘం అధ్యక్షులు

**వెలిగండ్ల : ప్రజలకి చేరువ**



వెలిగండ్ల మండలంలోని పందువ గ్రామం వద్ద ఉన్న పందువ గండి రిజర్వాయర్ వద్ద సోమవారం నీటి సంఘం అధ్యక్షులు ముక్కు వెంకటేశ్వర్లు గేట్లకు గ్రీస్ పెట్టి మరమ్మతులు చేపట్టారు.మొంథా తుపాను నేపథ్యంలో అధికంగా వర్షాలు పడి రిజర్వాయర్ నిండితే గేట్లు ఎత్తేందుకు సులువుగా ఉంటుందని గ్రామస్తులతో కలిసి చర్యలు చేపట్టారు. ప్రస్తుతం రిజర్వాయర్ నీటిమట్టం 18 అడుగులకు చేరుకుంది. తుఫాన్ కారణంగా పైన ఉన్న రాళ్లపల్లి గ్రామంలో నుండి నీటి ప్రవాహం ఎక్కువగా ఉందని, రిజర్వాయర్ నిండితే మండలంలోని గండ్లపల్లి, చెన్నంపల్లి, గన్నవరం, వెలిగండ్ల గ్రామాలు ప్రమాదానికి గురి అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని చెబుతున్నారు. మరమ్మతులు చేపట్టకపోతే నీటి ప్రవాహానికి ఇబ్బందులు తప్పవని స్థానికులు చెబుతున్నారు

# 'బ్లూ బ్యాచ్' సమాజానికి ప్రమాదకరంగా మారిందనడంలో సందేహం లేదు

చేద్దామనుకుంటున్న 'బ్లూ బ్యాచ్' సమాజానికి ప్రమాదకరంగా మారిందనడంలో సందేహం లేదు. పక్క రాష్ట్రంలో ఒక గురుకుల పాఠశాలలో 2023 నాటి పరిస్థితికి సంబంధించిన ఒక వీడియోను తాజాగా అరకు లో జరిగినట్లు ఒక కథనం రాసి వైసీపీ అనుబంధ సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ఇదే వార్తపై, ఇదే వీడియో పై రాష్ట్ర ప్రభుత్వం తరపున 'ఫ్యాక్ట్ చెక్' లో సంపూర్ణ వివరాలతో సమాచారం అందించినా కూడా కొద్ది రోజులు ఊరుకుని మళ్లీ అదే వీడియోతో తాజాగా తప్పుడు ప్రచారం ప్రారంభించారు. ఇలా తరచూ నేరాలకు పాల్పడేవారిని 'హ్యాబిచ్యువల్ అఫెండర్స్' (నేరాలు చేయడానికి అలవాటు పడ్డవారు) అంటారు. అందుకే అది ఒక రాజకీయ పార్టీనా, లేక హ్యాబిచ్యువల్ అఫెండర్స్ ముఠానా అనే అనుమానం వస్తున్నది. ఈ ఫేక్ ప్రచారాన్ని ప్రజలు ఎవరూ కూడా నమ్మవద్దు. ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేసేవారిపై చర్యలు తీసుకోవలసిందిగా పోలీసులను వారిని కోరుతున్నాను" అని లోకేశ్ తన సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు. విదేశీ పర్యటన ముగించుకుని సీఎం చంద్రబాబునాయుడితోపాటు మంత్రి నారా లోకేశ్ మరికాసేపట్లో ఉండవల్లిలోని తమ నివాసానికి చేరుకోనున్నారు. హైదరాబాద్ నుంచి విమానంలో గన్నవరం ఎయిర్ పోర్టుకు వారిరువురు చేరుకోనున్నారు. అనంతరం రోడ్డు మార్గం ద్వారా ఉండవల్లిలోని నివాసానికి వారు చేరుకుంటారు. సీఎం చంద్రబాబు నాయుడు దుబాయ్ పర్యటన పూర్తి చేసుకుని హైదరాబాద్‌కు చేరుకున్నారు. అలాగే నారా లోకేశ్ సైతం ఆస్ట్రేలియా పర్యటన ముగించుకుని ఇప్పటికే హైదరాబాద్ చేరుకున్నారు.మూడు రోజు పర్యటన కోసం సీఎం చంద్రబాబు నాయుడు దుబాయ్, సౌదీ అరేబియా, యూఏఈలో పర్యటించిన సంగతి తెలిసిందే. అలాగే రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ వారం రోజుల పాటు ఆస్ట్రేలియాలో పర్యటించారు. ఈ విదేశీ పర్యటనల్లో భాగంగా వారిరువురు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు అవకాశాలను ఆ యా దేశాల్లోని ఉన్నతాధికారులు, పారిశ్రామికవేత్తలు, వివిధ కంపెనీల సీఈఓలతో సమావేశమై వివరించారు.అలాగే నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో జరగనున్న భాగస్వామ్య సదస్సుకు ఆ యా దేశాల్లోని పారిశ్రామిక వేత్తలు, సీఈఓలు, ఉన్నతాధికారులను ఆహ్వానించారు. విశాఖపట్నం వేదికగా జరగనున్న ఈ భాగస్వామ్య సదస్సుకు దేశ విదేశాల నుంచి వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరుకానున్నారు. అందుకోసం ఏర్పాట్లు చురుకుగా జరుగుతున్నాయి.మరోవైపు ఇప్పటికే సీఎం చంద్రబాబు నాయుడు దావోస్, సింగపూర్‌లో పర్యటించారు. అలాగే మంత్రి నారాయణ సైతం దక్షిణ కొరియాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆ యా దేశాలకు చెందిన ఉన్నతాధికారులతోపాటు వివిధ కంపెనీల సీఈఓలతో వారు సమావేశమయ్యారు. విశాఖలో జరగనున్న ఈ భాగస్వామ్య సదస్సుకు హాజరు కావాలని ఆ యా దేశాల ప్రముఖులను ఆహ్వానించిన సంగతి తెలిసిందే.గతంలో ఇచ్చిన నివేదికలనే మళ్లీ తీసుకొస్తారా. ఇదా మీ పనితనం. కీలక అధికారులు వ్యవహరించేది ఇలాగేనా. ఇకనైనా సమన్వయంతో వ్యవహరించి.. పనులు త్వరితగతిన పూర్తి చేయండి" ఇటీవల పలు శాఖలపై సమీక్షల సందర్భంగా పలువురు ఐఏఎస్ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలివి. మునిసిపల్, వైద్య-ఆరోగ్య, ఆర్ అండ్ బీతోపాటు మరో రెండు, మూడు శాఖలపై ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి వరుస సమీక్షలు నిర్వహించారు. ఆ సమయంలోనే అధికారులు వ్యవహరిస్తున్న తీరు, ఆయాశాఖల్లో అవలంబిస్తున్న విధానాలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేసినట్లు తెలిసింది. "శాఖలకు అధిపతులుగా మీరే అన్ని అంశాలను గమనించుకుంటూ వెళ్లాలి కదా. మీరే ఇలా అలసత్వంగా, సమన్వయం లేకుండా వ్యవహరిస్తే ఎలా? చెత్త సేకరణ విషయం కూడా నేను చెప్పేదాకా వచ్చిందంటే మీరు ఎలా పని చేస్తున్నారో అర్థమవుతుందా" అంటూ చీవాట్లు పెట్టినట్లు సమాచారం. ఇక, సీఎం రేవంత్ పర్యవేక్షిస్తున్న మంత్రిత్వ శాఖల అధికారులపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తినట్లు తెలిసింది. 'ఏంటి మారరా.. తీరు మార్చుకోండి' అంటూ ఘాటుగా హెచ్చరించినట్లు సమాచారం .ఇటీవల నిర్వహించిన సమీక్షలో హైదరాబాద్‌లో ఎటు చూసినా చెత్త కనబడుతోందని, ఆ పరిస్థితి ఎందుకొచ్చిందని ఆ శాఖ ముఖ్య అధికారిని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌కి తగిన బుద్ధి చెప్పాలి

కల్వకుంట్ల తారక రామారావు హెచ్చరించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఎందుకు నెరవేర్చడం లేదని ప్రశ్నించారు. రెండేళ్లలో కేసీఆర్ ని తిట్టడం తప్ప సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణకు ఏం చేశారని నిలదీశారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ గెలిస్తే తాము మోసం చేసినా తమకు ఓటు వేశారని.. ఆ పార్టీ నేతలు చెబుతారని ఎద్దేవా చేశారు మాజీ మంత్రి కేటీఆర్.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులకి మధ్య సయోధ్య లేక కొట్టుకుంటున్నారని విమర్శించారు కేటీఆర్. కాంగ్రెస్ నేతలు జాదు గాళ్లు అని దెప్పిపొడిచారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నికలో హామీలిచ్చి ఒక్క పైసా కూడా సీఎం రేవంత్‌రెడ్డి ఇవ్వలేదని ఫైర్ అయ్యారు. ఓటు కోసం కాంగ్రెస్ నేతలు ప్రమాణం చేస్తారని.. ఆ తర్వాత పట్టించుకోరని ఎద్దేవా చేశారు. మళ్లీ కేసీఆర్‌ని అధికారంలోకి తెచ్చుకోవటానికి.. జూబ్లీహిల్స్ నుంచే జైత్రయాత్ర ప్రారంభం కావాలని పిలుపునిచ్చారు మాజీ మంత్రి కేటీఆర్.అన్ని మతాల వారిని, అన్నివర్గాల వారిని కాంగ్రెస్ మోసం చేసిందని ఆక్షేపించారు. మైనార్టీ సబ్ ప్లాన్ పెడతామన్నారని.. అది కూడా ఎందుకు పెట్టలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. ఓటు అడగటానికి కాంగ్రెస్ నేతలు వస్తే బాకీ కార్డు చూపెట్టాలని సూచించారు. అవ్వా, తాతలకు రూ.4000 పెన్షన్ ఇస్తామని అన్నారని.. ఇచ్చారా? అంటూ నిలదీశారు. మహిళలకు రూ.2500 ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పే సమయం వచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచే బీఆర్ఎస్ జైత్రయాత్ర ప్రారంభం అవుతుందని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని షేక్‌పేట్ డివిజన్ బీజేపీ మాజీ అధ్యక్షుడు తోట మహేష్ ముదిరాజ్, ఆయన అనుచరులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు వాస్తవం కాలేదని, పేదల ఆశలు దెబ్బతిన్నాయని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రజల కష్టాలు తగ్గాయని గుర్తుచేశారు. 20 వేల లీటర్ల వరకు ఉచిత మంచినీళ్లు, బస్తీ దవాఖానాలు, రూ.5 కే భోజనం, పింఛన్లు, రంజాన్ తోఫాతో పాటు అనేక పథకాలు అమలు చేశామని తెలిపారు. పేదలను కేసీఆర్ కడుపులో పెట్టుకొని చూసుకున్నారని అన్నారు. షేక్‌పేటలో పెద్ద ఫ్లైఓవర్‌ను నిర్మించామని తెలిపారు. జీహెచ్ఎంసీలో, హైదరాబాద్‌లో ప్రతి ఎన్నికలోనూ ప్రజలు బీఆర్ఎస్‌కు ఓటేశారని ఆయన వివరించారు. ఇప్పుడేమో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను బకాయిలతో ముంచేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వృద్ధులు, రైతులు, మహిళలు అందరిని కాంగ్రెస్ మోసం చేసిందని మండిపడ్డారు."మేం మోసపోయాం.. కానీ ఇప్పుడు జూబ్లీహిల్స్ ప్రజలు మోసపోవద్దు. అరచేతిలో స్వర్గం చూపిస్తే ఊళ్లలో కొందరు మోసపోయారు. అందుకే గ్రామాల నుంచి రైతులు, ప్రజలు వచ్చి జూబ్లీహిల్స్‌కు వచ్చి ప్రచారం చేస్తామని చెబుతున్నారు" అని కేటీఆర్ అన్నారు. మేనిఫెస్టోను రాజకీయ పార్టీలకు పవిత్ర గ్రంథంగా భావించకుండా, కేవలం గ్యారెంటీ కార్డులు అని ఇంటింటికి పంచారని కేటీఆర్ విమర్శించారు. "18 ఏళ్లు నిండిన ప్రతి ఆడబిడ్డకు రూ. 2500 ఇస్తామని చెప్పారు. యువతులకు స్కూటీలు, పెళ్లి చేసుకుంటే తులం బంగారం ఇస్తాం అన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడు ఇచ్చిన పెన్షనే ఇప్పుడు కూడా ఇస్తున్నారు. రెండేళ్లలో రేవంత్ ఒక్క ఇటుక పెట్టలేదు, ఒక కొత్త పునాది లేదు. తెల్లారి లేస్తే మైకు పట్టుకొని కేసీఆర్‌ను తిట్టడమే పనిగా పెట్టుకున్నారు. హైదరాబాద్‌లో కొత్తగా ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయలేదు" అని ధ్వజమెత్తారు. "ఏదైనా అడిగితే ఫ్రీ బస్సు ఇచ్చాం కదా అని చెబుతున్నారు. ఆడవాళ్లకు ఫ్రీ ఇస్తున్నారు.. మగవాళ్లకు డబుల్ రేటు పెట్టారు. కుడిచేత్తో ఇచ్చి ఎడమచేత్తో తీసుకుంటున్నారు. కాంగ్రెస్ వాళ్లు ఇంటికి వస్తే బాకీ కార్డు చూపించి ప్రజలు హామీ గురించి ప్రశ్నించాలి" అని కేటీఆర్ కోరారు.ఒక్కొక్క మహిళకు నెలకు రూ.2500 చొప్పున ఇప్పటి వరకు రూ.60 వేలు, వృద్ధులు, వితంతువులకు రూ.48 వేలు, రైతులకు రేవంత్ రెడ్డి బాకీ ఉన్నారని కేటీఆర్ లెక్కలు చెప్పారు. బీసీలకు రిజర్వేషన్లు, దళితులకు కాంట్రాక్టుల్లో వాటా ఇస్తామన్నారని.. హిందువులు, ముస్లింలు, క్రిస్టియన్లు ఏ వర్గాన్ని వారు వదలలేదని విమర్శించారు. రూ.4 వేల కోట్ల బడ్జెట్ పెడతానని ముస్లింలను మోసం చేశారని అన్నారు. కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలంటే చిన్న షాక్ ఇవ్వాల్సిందే.. లేదంటే వాళు దారికి రారని వ్యాఖ్యానించారు. పొరపాటున కాంగ్రెస్‌కు ఓటేస్తే.. మేం ఏం చేయకపోయినా.. మోసం చేసినా మాకే ఓటేస్తున్నారని వాళ్లు భావిస్తారని.. ఇన్ని రకాలుగా మోసం చేసినా.. మళ్లీ మాకే ఓటేస్తున్నారంటే మేమే కరెక్ట్ అని వాళ్లు అనుకుంటారని కేటీఆర్ హెచ్చరించారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్ వ్యాప్తంగా కాంగ్రెస్‌కు ఒక్క సీటు కూడా రాలేదని కేటీఆర్ గుర్తుచేశారు.

# లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి

రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి అనిత ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో స్పెషల్ సీఎస్ సాయి ప్రసాద్, పోలీస్, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ ఉన్నతాధికారులు, వివిధ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) ఎండీ ప్రఖర్ జైన్, రాబోయే 'మొంథా' తుపాను గమనం, తీవ్రత, దానివల్ల ప్రభావితమయ్యే జిల్లాల వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. తుపాను ప్రభావం తీవ్రంగా ఉండే అవకాశం ఉన్నందున, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ సంసిద్ధంగా ఉండాలని మంత్రి అనిత ఆదేశించారు.ముఖ్యంగా ఈ నెల 27, 28, 29 తేదీల్లో రాష్ట్రంలో తీవ్రమైన గాలులతో పాటు అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. ఈ నేపథ్యంలో ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. "లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందుగానే గుర్తించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలి. తీర ప్రాంత ప్రజలను నిరంతరం అప్రమత్తం చేయాలి. మత్స్యకారులు ఎవరూ సముద్రంలోకి వేటకు వెళ్లకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలి" అని మంత్రి అనిత స్పష్టం చేశారు.తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యల కోసం ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచాలని, అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. ప్రభుత్వం అన్ని విధాలుగా సిద్ధంగా ఉందని, ప్రజలు కూడా అధికార యంత్రాంగానికి సహకరించి, సురక్షితంగా ఉండాలని ఆమె విజ్ఞప్తి చేశారు.మొంథా తుపాన్ కాకినాడ సమీపంలో తీరం దాటే అవకాశం ఉందని.. ఈ నేపథ్యంలో ప్రత్యేక దృష్టి సారించాలని వివిధ జిల్లాల ఉన్నతాధికారులకు రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. ఆదివారం అమరావతిలో అనకాపల్లి, కాకినాడ, కోనసీమ జిల్లా కలెక్టర్లు, స్పెషల్ ఆఫీసర్లు, ఎస్పీలతో హోం మంత్రి అనిత వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి ఆమె కీలక సూచనలు చేశారు.100 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలుల ప్రభావంతో చెట్లు, పోల్స్ పడి విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడవచ్చునన్నారు. ఆ క్రమంలో పునరుద్ధరణకు ముందుగానే ట్రాన్స్‌ఫార్మర్స్, పోల్స్ సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. అలాగే జేసీబీలు, జనరేటర్స్ సైతం రెడీగా ఉంచాలన్నారు. అయితే వివిధ ప్రాంతాల్లోని భారీ హోర్డింగ్స్‌ను వెంటనే తొలగించాలని పేర్కొన్నారు.డెలివరీ తేదీ దగ్గరలో ఉన్న గర్భిణీల కుటుంబాలతో సైతం మాట్లాడుతూ ఉండాలని సూచించారు. వారికి మెడికల్ ఎమర్జెన్సీ కోసం అంబులెన్సులను సైతం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇక కాకినాడ జిల్లాలోని 6 మండలాలపై ఈ తుపాన్ ప్రభావం అధికంగా ఉండే అవకాశం ఉందన్నారు. ఈ జిల్లాలో అత్యధిక రిలీఫ్ క్యాంప్స్ ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఆదేశించారు. రోడ్డు బ్లాక్ అయితే డైవర్షన్స్‌కు ముందే మ్యాప్‌ను సిద్ధం చేసుకోవాలని సూచించారు.జిల్లా, మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్లు ప్రతి ఒక్కరికి చేరేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పునరావాస కేంద్రాల్లోని వారికి పరిశుభ్రమైన ఆహారం అందించాలన్నారు. నిత్యవసర వస్తువులు, మెడిసిన్, శానిటేషన్ మెటీరియల్ తదితర వస్తువులు రిలీఫ్ కేంద్రాల్లో ఉండే వారికి అందుబాటులో ఉంచాలని చెప్పారు. సముద్ర తీర ప్రాంత గ్రామాల వారిని ముందుగానే ఒప్పించి రిలీఫ్ కేంద్రాలకు తరలించాలని అధికారులకు హోం మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. అప్పట్లో తెలంగాణ, హైదరాబాద్ ప్రజలపై దమనకాండ తీవ్రంగా ఉండేదన్న మోదీ.. ఆదివాసీలకు జరుగుతున్న అన్యాయంపై, బ్రిటీషర్ల అకృత్యాలపై 20 ఏళ్ల వయసులో కొమురం భీం ఉద్యమించాడని చెప్పారు.

# అదే కర్నూలు బస్సు ప్రమాదానికి మూల కారణం

బెంగుళూరు-హైదరాబాద్ జాతీయరహదారిపై జరిగిన బస్సు దహనం ఘటన ప్రమాదం కాదని ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలేనని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రొద్దుటూరులోని తన క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వం, అధికారుల నిర్లక్ష్యం వల్లే ఇరవై నిండు ప్రాణాలు గాల్లో కలిసిపోయాయని.. ఈ ఘటనలో సీఎం చంద్రబాబే ప్రథమ ముద్దాయని రాచమల్లు స్పష్టం చేశారు.రాష్ట్రంలో విచ్చలవిడిగా ఏరులై పారుతున్న మద్యమే.. ఈ ప్రమాదానికి కారణమని ఆయన తేల్చి చెప్పారు. ప్రమాదం జరగడాని కంటే ముందు జాతీయ రహదారి సమీపంలోని బెల్టుషాపులో మద్యం కొనుగోలు చేసిన బైకిస్టే.. మద్యం మత్తులో ఇంత పెద్ద ప్రమాదానికి కారణమయ్యారని వెల్లడించారు. దీనికి ప్రభుత్వం, అధికారులే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఆదాయమే లక్ష్యంగా రాష్ట్రంలో ఏటీఎం(ఎనీ టైం మందు) తరహాలో మద్యం అమ్మకాలు చేస్తూ ప్రభుత్వమే ప్రజల ప్రాణాలను హరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంకా ఆయన ఏమన్నారంటే..బెంగుళూరు హైదరాబాద్ జాతీయ రహదారిపై బస్సు దహనం ఘటన దురదృష్టవశాత్తూ జరిగిన ప్రమాదం కాదు.. ప్రభుత్వం, అధికారుల నిర్లక్ష్యం, స్వార్థంతో జరిగిన హత్యలివి. ఈ హత్యల్లో మొదటి ముద్దాయి ముఖ్యమంత్రి చంద్రబాబే అయితే, ఎక్సైజ్ శాఖ మంత్రి రెండో ముద్దాయి, జాతీయ రహదారిపై మద్యం అమ్ముతున్న బెల్టుషాపు నిర్వాహకుడు మూడో ముద్దాయి కాగా.. బెల్టుషాపు లేకుండా చేయాల్సిన ఎక్సైజ్ అధికారి నాలుగో ముద్దాయి కాగా ఐదో ముద్దాయి రవాణాశాఖ అధికారులు, ఆరో ముద్దాయి బస్సు ఓనరు, ఏడో ముద్దాయి డ్రైవరు, ఎనిమిదో ముద్దాయి బైక్ డ్రైవర్ వీరందరూ కలిసి వీరి ఉసురు పోసుకున్నారు. జాతీయ రహదారిమీద తిరగడానికి కావాల్సిన ఫిట్ నెస్ సహా ఏ అనుమతలూ లేకుండానే ఆ బస్సు తిరుగుతోంది. అధికారుల ఉదాసీనతకు నిదర్శనం ఇది.రాష్ట్రంలో మద్యం ఏరులై పారుతోంది. ఇదే విషయాన్ని మేం ప్రతిరోజూ నెత్తీనోరూ మొత్తుకుని చెబుతున్నా పట్టించుకున్నపాపాన పోలేదు. రాష్ట్రంలో ఇప్పుడు రోజులో ఇరవై నాలుగు గంటలూ, వారానికి ఏడు రోజులూ ఎనీ టైమ్ మందు( ఏటీమ్) అందుబాటులో ఉంటుంది. బడి, గుడి, వీధి సందు, జాతీయ రహదారి, గ్రామీణ రోడ్లు అక్కడా ఇక్కడా అని లేదు.. కూటమి పాలనలో ఇప్పుడు ఎక్కడైనా మద్యం అందుబాటులో ఉంటుంది. తాగొచ్చు, తాగి ప్రమాదాలు చేసి మనుషులను చంపొచ్చు.. ఏం జరిగినా ప్రభుత్వానికి మాత్రం ఆదాయమే ముఖ్యం. నకిలీ మద్యం అమ్మి వేల కోట్లు సంపాదించడం, ఆ డబ్బును ఎన్నికల్లో ఖర్చు పెట్టి గెలవడమే వారి లక్ష్యం. తనకు అధికారం, తన మనుషులకు వేల కోట్ల డబ్బు సంపాదనే చంద్రబాబు పాలసీ.రవాణాశాఖ అధికారులు ప్రైవేటు బస్సులకు సంబంధించిన అనుమతులు, ఫిట్ నెస్ సర్టిఫికెట్లు, ఇన్సూరెన్స్‌లు పూర్తిగా తనిఖీ చేసిన తర్వాత బస్సులు రోడ్డెక్కేలా అనుమతులు ఇవ్వాలి. అన్ని అనుమతులు, పేపర్లు లేకుండా రాష్ట్రంలో ఏ ప్రైవేటు బస్సు అయినా రోడ్డెక్కి జరగరానిది జరిగితే అది ప్రమాదం కాదు.. నిస్సందేహంగా హత్యగానే భావిస్తాం. హైదరాబాద్-బెంగుళూరు జాతీయ రహదారిపై జరిగినది ప్రమాదం కాదు, ఇది ముమ్మాటికీ హత్యే. దీన్ని నేను డిజిటల్ బుక్ లో ఎంటర్ చేస్తాను.ఇకపై ప్రొద్దుటూరు రోడ్లపై అనుమతులు లేకుండా వచ్చిన వాహనాల వల్ల ప్రమాదం జరిగినా దాన్ని హత్యగానే ఈ జాతీయ రహదారిపై ఏ ప్రమాదం జరిగినా హత్యగానే భావించి డిజిటల్ బుక్ లో నమోదు చేస్తాను.

# పరకామణి వ్యవహారంలో నిందితులను వదిలిపెట్టం

గురించి మాట్లాడుతున్న సందర్భంలో ఆయన కన్నీరు పెట్టుకున్నారు. తాను టీటీడీలో రేపు ఉంటానో, ఉండనో తెలియదని చెప్పుకొచ్చారు. పరకామణి వ్యవహారంలో మీడియా సమావేశం పెట్టకుండా కొంతమంది తనపై విపరీతమైన ఒత్తిడి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు భాను ప్రకాష్ రెడ్డి.హైదరాబాద్‌లోని తాజ్ దక్కన్‌లో తాళ్లపాక రాఘవన్ అన్నమాచార్య 12వ తరం వంశీయులు సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో భానుప్రకాష్ పాల్గొని ప్రసంగించారు. పరకామణి వ్యవహారం వెనుక ఎవరు ఉన్నారో బయటపడాలని కోరారు. ఈ కేసుపై పూర్తిగా విచారణ జరగాలని డిమాండ్ చేశారు. పరకామణి వ్యవహారంలో వాస్తవాలు భక్తులందరికీ తెలియాలని చెప్పుకొచ్చారు భాను ప్రకాష్ రెడ్డి.సోషల్ మీడియాలో తన కుటుంబాన్ని కొంతమంది టార్గెట్ చేశారని వాపోయారు. తాను టీటీడీ బోర్డు మెంబర్ అయినా.. పరకామణి వ్యవహారంలో ఇంప్లీడ్ అయ్యే అవకాశం లేదని అడ్వొకేట్ చెప్పారని పేర్కొన్నారు. తనకు బోర్డు మెంబర్ పదవి పోయినా ఫర్వాలేదని... తనకు వ్యక్తిగతంగా ఎవరిపైనా ద్వేషం లేదని స్పష్టం చేశారు. పరకామణి వ్యవహారంలో వాస్తవాలు బయటపడాలని తాను పోరాడుతున్నానని భానుప్రకాష్ రెడ్డి ఉద్ఘాటించారు.రేపు తాను బతికి ఉంటానో లేదో తెలియదని బీజేపీ సీనియర్ నేత, టీటీడీ మెంబర్ భానుప్రకాశ్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇవాళ ఆయన తిరుమలలో మీడియాతో మాట్లాడుతూ..తనకు ఎవరి మీద వ్యక్తిగతంగా ద్వేషం లేదన్నాని అన్నారు. తిరుమల వెంకటేశ్వర స్వామి అంటే తనకు ప్రాణమని.. గత 20 ఏళ్లుగా స్వామికి కాపలా కుక్కలాగా పనిచేస్తూ అన్యాయాలు, అక్రమాలపై పోరాటం చేస్తున్నానని తెలిపారు. ఇటీవల పరకామణిలో చోరీపై ప్రత్యర్థులు తాను పెట్టిన కేసును వదిలేయాలంటూ తీవ్రంగా వేధిస్తున్నారని, తనపై తీవ్రమైన ఒత్తిడి ఉందన్నారు.లొంగని పక్షంలో సోషల్ మీడియాలో తన వ్యక్తిత్వాన్ని హననం చేసేలా బెదిరింపులకు పాల్పడుతున్నారని సంచలన ఆరోపణలు చేశారు. తాను అన్ని రకాలుగా బాధపడుతున్నా తన భార్య, బిడ్డలు ఏమాత్రం వెనక్కి తగ్గొద్దని, ఆ శ్రీనివాసుడి ఆశీస్సులు మనకు ఉన్నాయంటూ ధైర్య చెప్పారని భానుప్రకాశ్ రెడ్డి కన్నీళ్లు పెట్టారు. ప్రస్తుతం ఆయన మాట్లాడిన మాటలు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి.తెలంగాణ ఉద్యమంలోకి అడుగుపెట్టాను. ఎన్నో అవమానాలు ఎదురైనా ఓపికతో భరించాను," అని గుర్తుచేసుకున్నారు. నిజామాబాద్ లో తన ఓటమి వెనుక పెద్ద కుట్ర జరిగిందని ఆరోపించిన కవిత, "ఏం జరిగిందో బీఆర్ఎస్ కార్యకర్తలు ఆలోచించాలి. జరిగిన కుట్ర గురించి పిల్లల్ని అడిగినా చెబుతారు" అని వ్యాఖ్యానించారు.ఇకపై తన ప్రయాణం ప్రజలతోనే అని స్పష్టం చేసిన కవిత, తన భవిష్యత్ ప్రణాళికలను వివరించారు. "తెలంగాణ వచ్చి పదేళ్లు గడిచినా అమరవీరుల కుటుంబాలకు సరైన గౌరవం, న్యాయం దక్కలేదు. వారి కోసం పోరాడాల్సిన అవసరం ఉంది. ఈ 'జనం బాట'లో భాగంగా మేధావులు, విద్యార్థులు, రైతులు సహా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలతో మాట్లాడతాను. అందరి భాగస్వామ్యంతో ఆత్మగౌరవంతో కూడిన అభివృద్ధి సాధించడమే నా లక్ష్యం" అని తెలిపారు. జాగృతి సంస్థ ద్వారా విద్య, ఆరోగ్యం, మహిళా సాధికారత వంటి రంగాల్లో సేవలు కొనసాగిస్తానని ఆమె ప్రకటించారు.ఈ సందర్భంగా నిజామాబాద్ ప్రజలకు కవిత ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. "నిజామాబాద్ జిల్లా నా మెట్టినిల్లు. ఎంపీగా, ఎమ్మెల్సీగా నాకు పట్టం కట్టి నా రాజకీయ జీవితానికి శ్రీకారం చుట్టిన గడ్డ ఇది. అందుకే ప్రజల కష్టసుఖాలు తెలుసుకోవడానికి ఇక్కడి నుంచే 'జాగృతి జనం బాట'ను ప్రారంభించడం సముచితంగా భావించాను.

# ఏపీ మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు పెండింగ్ వేతనాలు, బిల్లులు విడుదల చేయాలి (సిఐటీయు డిమాండ్)






**వెలిగండ్ల : (ప్రజలకి చేరువ )** డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సోమవారం వెలిగండ్ల మండల విద్యా వనరుల కేంద్రం వద్ద ధర్నా చేపట్టడం జరిగినది. ఈ ధర్నాలో మండల సిఐటియు కన్వీనర్ రాయల మాలకొండయ్య పాల్గొని మాట్లాడుతూ ఈ పథకం మొదలై ఇప్పటికే 15 సంవత్సరాలు కావస్తున్న నేటికీ నెలకు 3000 వేతనమే ఇస్తున్నారని, ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ మధ్యాహ్న భోజన కార్మికుల తలరాతలు మారలేదని వారు అన్నారు. ఈరోజు కనీస రోజు వారి కూలీ మహిళలకు 400 ఇస్తున్నారని ప్రభుత్వ పథకం కదా అని ఆశతో ఎదురుచూస్తూ రోజుకు వంద రూపాయలతోనే చేస్తున్నారని వారు అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర కూటమీ ప్రభుత్వం పునరాలోచించి కనీస వేతనంగా10 ,000 ఇవ్వాలని, జూలై నుంచి రావలసిన పెండింగ్ వేతనాలు, బిల్లులు వెంటనే విడుదల చేయాలని, బడ్జెట్లో మెనూ చార్జీలు పెంచాలని జోన్లు వారీగా మెనూను రద్దుచేసి రాష్ట్రవ్యాప్తంగా ఒకే మేము అమలు చేయాలని ధరల పెరుగుదలకు అనుగుణంగా స్కూల్ విద్యార్థులకు మెనూ ఛార్జీలు కనీసం 20 రూపాయలు ఇవ్వాలని కాలేజీ విద్యార్థులకు 60 రూపాయలు మెనూ ఛార్జ్ ఇవ్వాలని ,ప్రతినెల 5వ తేదీ లోపు వేత నాలు, బిల్లులు చెల్లించాలని ,9,10 తరగతులకు వండి పెడుతున్న వర్కర్లకు వేతనాలు ఇవ్వాలని, వంట చేసేటప్పుడు అనేక ప్రమాదాలు జరుగుతున్న ప్రమాద బీమా సౌకర్యం లేదని, స్కూల్స్ లో ఫస్ట్ వైద్య సౌకర్యంకిట్టు ఏర్పాటు చేయాలని, ప్రైవేట్ సంస్థలకు ఈ పథకాన్ని అప్పగించరాదని, ఉపాధి భద్రత కల్పించాలని, పథకం అమలకు కనీస సౌకర్యాలు కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, యూనిఫామ్ ఇవ్వాలని, ప్రభుత్వమే ఉచితంగా గ్యాస్ ఇవ్వాలని తదితర డిమాండ్స్ మీద మండల అభివృద్ధి అధికారి మరియు మండల విద్యా వనరుల అధికారి షేక్ ఖాదర్ బాషా ,ఎంవి దాస్ ప్రసాద్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికుల మండల యూనియన్ అధ్యక్షులు గుంటకాని నాగమ్మ, సహాయ కార్యదర్శి బొప్పరాజు అనంతలక్ష్మి, కార్మికులు దేవరకొండ కాశమ్మ, కాకర్ల వెంకటసుబ్బమ్మ, చిలంకూరు యోగమ్మ, దేవి రెడ్డి అనంతమ్మ, పి నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనులను చేపట్టిన టిడిపి నేతలు





**కనిగిరి : ప్రజలకు చేరువ** పట్టణంలోని కొత్తూరు ఏడవ వార్డు నందు మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు టిడిపి పట్టణ యువత అధ్యక్షులు అచ్చాల రవి ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులను పారిశుద్ధ్య పనులను మున్సిపల్ సిబ్బంది స్పెషల్ డ్రైవ్ లో భాగంగా కాలు కూడిక, పిచ్చి మొక్కలను తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా తెలుగు యువత అధ్యక్షులు అచ్చాల రవి మాట్లాడుతూ వార్డులో ఏదైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు.

# పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించిన మున్సిపల్ కమిషనర్ పి కృష్ణమోహన్ రెడ్డి





**– తుఫాన్ కారణంగాపట్టణ ప్రజలు అత్యవసర సహాయక చర్యలు వినియోగించుకోవాలి**



**కనిగిరి : ప్రజలకి చేరువ** మొంథా తుఫాన్ కారణంగా అధికంగా వర్షాలు, గాలులు వీచే అవకాశం ఉన్న తరుణంలో కనిగిరి పట్టణంలో ఇబ్బందులు తలెత్తకుండా సమగ్ర సన్నాహక చర్యలు చేపట్టామని మునిసిపల్ కమీషనర్ పి.కృష్ణ మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని కొత్తూరు, పామూరు బస్టాండ్, గార్లపేట రోడ్డు, శివ నగర్ కాలనీ, ఓల్డ్ ఏజ్ హోమ్ తదితర ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమీషనర్ కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాతావరణశాఖ వారి సూచనల మేరకు జిల్లా కలెక్టర్ రాజాబాబు ఆదేశాలనుసారం కనిగిరి మున్సిపల్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వం ఇచ్చిన సూచనలను అనుసరించి ప్రత్యేక సిబ్బందిని విధులలో కేటాయించామని పట్టణ ప్రజలు ఎటువంటి అత్యవసర పరిస్థితులలోనైన పురపాలక సంఘ కార్యాలయము నందు మరియు ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ కు సమాచారం ఇవ్వవలసినదిగా తెలిపారు. మొంధా తుఫాన్ ముందస్తు నివారణ చర్యలు,అత్యవసర సహాయక చర్యలు చేపట్టుటకు మునిసిపల్ సిబ్బంది నెంబర్లను సంప్రదించాలన్నారు. జూనియర్ అసిస్టెంట్ 9700727807, హెల్త్ అసిస్టెంట్ 7893114370 పట్టణ ప్రజలు అత్యవసర సహాయక చర్యల కొరకు వినియోగించుకోవాలన్నారు. కనిగిరి పురప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప గృహాలను విడిచి బయటకు రాకూడదని కమీషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# అంగ రంగ వైభవంగా పోతకమూరి వారి వివాహ వేడుకలు



**ప్రజలకు చేరువ** కనిగిరి పట్టణంలోని గోనుగుంట వారి కల్యాణమండపంలో ఆర్ యమ్ పి డాక్టర్ వెంకట నారాయణ వారి సతీమణి రామయోగమ్మ వారి కుమారుని వివాహ వేడుకలు ఆది వారం రాత్రి ఘనంగా జరిగినవి. వదు, వరులు వెంకట సాయికిరణ్ సుస్మిత వారి వివాహం అంగ రంగ వైభవంగా పురోహితులు రంగస్వామి వారి నియంత్రనలో కళ్యాణం జరిగింది. ఈ కళ్యానమునకు శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి విచ్చేసి వదు వరలైన సాయికిరన్ సుస్మిత వారిని ఆయురారోగ్యాలతో ఐ స్వర్యభివృద్ధితో నిత్యం కల కల లాడుతూ ఉండాలని ఆశీర్వదించారు. బజాజ్ ఓబులరెడ్డి ఉపసర్పంచ్ శ్రీనివాసులరెడ్డి ఫిరోజ్ వారలు పెండ్లి కుమారుడు పెండ్లి కుమార్తెను ఆయురారోగ్యాలతో దీర్ఘ సుమంగాలీభవ గా ఉండాలని ఆశీర్వాదములతో ఉండాలన్నారు. కనిగిరి పోలీస్ స్టేషన్ యస్ ఐ శ్రీరామ్ వధు వరులను అక్షింతలతో దీవించారు. మున్సిపల్ ఛైర్మెన్ అబ్దుల్ గ పూర్ జడ్పీటీసీలు మడతల కస్తూరి రెడ్డి గుంట క తిరుపతిరెడ్డి కటికల వెంకటరత్నం వారలు వధు వరులను దీవించారు. మొదటగా పెండ్లి కుమార్తె తల్లి తండ్రులు దుర్గారావు కోటేశ్వరమ్మా పెండ్లి కుమారుడి తల్లి తండ్రులు వధు వరులను ఆశీస్సులు ఇచ్చారు. బన్నీప్రసాదరెడ్డి పులి శ్రీనివాసరెడ్డి శాంతి చేతి వృత్తి కళా కారుల అధికార ప్రతినిధి వల్లూరి కోటేశ్వరరావు మాజీ తిరుమల తిరుపతి దేవస్థానం సభ్యులు సిద్దవటం యానాధయ్య వారలు వధు వరులను అక్షింతలతో దీవించారు.

# నేడు రచ్చబండ కార్యక్రమంలో భాగంగా కోడి సంతకాల సేకరణ



**పొన్నలూరు : ప్రజలకి చేరువ** మంగళవారం సాయంత్రం 3 గంటలకు పొన్నలూరు మండలం ఉప్పలదిన్నె గ్రామంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ , అలాగే రచ్చబండ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు దుద్దుగుంట మల్లికార్జున రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి కొండపి నియోజకవర్గ సమన్వయ కర్త, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పిఎసి సభ్యులు డాక్టర్ ఆదిమూలపు సురేష్ హాజరు అవుతారు. కావున పొన్నలూరు మండలంలో వైఎస్సార్ సీపీలోని రాష్ట్ర పదవులు ఉన్న వారు, నియోజకవర్గం అనుబంధ విభాగ అధ్యక్షులు, మండల అనుబంధ విభాగ అధ్యక్షులు, మండల పార్టీ కార్యవర్గంలో ఉన్న నాయకులు, వివిధ హెూదాలో ఉన్న నాయకులు, జడ్పీటీసీ, ఎంపీపీ, వైస్ ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచ్లు, వార్డ్ మెంబెర్స్, ముఖ్యనాయకుల, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు అందరు తప్పకుండా అత్యధిక సంఖ్యలో హాజరై ఈ నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా ఆయన కోరారు.

# 'మొంథా' తుఫాన్ హెచ్చరిక నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి : ఎమ్మెల్యే ఇంటూరి

**తుఫాను నేపథ్యంలో అధికారులందరూ ప్రజలకు అందుబాటులో ఉండాలి...**



**కందుకూరు : ప్రజలకి చేరువ** మొంథా' తుఫాన్ హెచ్చరిక నేపథ్యంలో కందుకూరు నియోజకవర్గ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సూచించారు.నియోజకవర్గంలోని అధికారులు అందరూ సమన్వయంతో పని చేస్తూ తుఫాను నేపథ్యంలో ఎటువంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉండాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సూచించారు..లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని అవసరమైతే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించి వారికి అవసరమైన భోజన సదుపాయాలు మంచి నీటి సదుపాయాలు చూడాలని అధికారులను ఆదేశించారు...ముఖ్యంగా రాళ్లపాడు ప్రాజెక్టు పరిసర ప్రాంత ప్రజలు చాలా అప్రమత్తంగా ఉండాలని ప్రజలు ఎవరు వాగులు బ్రిడ్జిలు దాటే ప్రయత్నం చేయరాదని సూచించారు.తీర ప్రాంత ప్రాంతాల్లోని ప్రజలు ఎవరూ వేటకు వెళ్లరాదని, తుఫాను దృష్ట్యా అందరూ ముందస్తు జాగ్రత్తలు పాటించాలని అవసరమైతేనే ఇళ్లలోంచి బయటికి రావాలని పిల్లలు వృద్ధులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు భారీ తుఫాను దృష్ట్యా విద్యుత్ అధికారులు అందరూ సమన్వయంతో పని చేస్తూ ప్రజలకు ఎటువంటి అసౌకర్యము లేకుండా చూడాలని ఎమ్మెల్యే సూచించారు..

# కందుకూరు ప్రాంత ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలి.

- కందుకూరు ను ప్రకాశం జిల్లాలో కలపాలి.
- నెల్లూరు జిల్లా నేతల అడ్డగింత సరికాదు.
- కలెక్టర్ కు వినతి పత్రం అందజేత.జే ఏ సి నేతలు

**కందుకూరు : ప్రజలకి చేరువ**
రాష్ట్రం లో వైసీపీ ప్రభుత్వం అడ్డగోలుగా చేసిన జిల్లాల పునర్విభజన ను సరిచేసే కార్యక్రమం లో భాగం గా కొత్త జిల్లాల ఏర్పాటు, కొన్ని నియోజక వర్గాలను జిల్లాల నుండి మార్పులు చేయుటకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్న నేపద్యం లో నెల్లూరు కలెక్టర్ హిమాన్షు శుక్లా ను కందుకూరు జే ఏ సి ఆధ్వర్యం లో కలసి కందుకూరు ను ప్రకాశం లో కలపాలని వినతి పత్రం అందజేయడం జరిగినది, ఈ సందర్భంగా జే ఏ సి నేతలు మాట్లాడుతూ కందుకూరు ప్రాంత ప్రజల ఆకాంక్షకు విరుద్ధంగా నెల్లూరు జిల్లాలో కలిపిన కందుకూరు నియోజక వర్గమును తిరిగి ప్రకాశం జిల్లా లో కలుపుటకు గతం లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యువగళం పాదయాత్ర కందుకూరు వచ్చిన సమయం లో నారా లోకేష్ హామీ ఇచ్చిన నేపధ్యంలో కందుకూరు ను ప్రకాశం జిల్లాలో కలుపుటకు దాదాపు ప్రక్రియ పూర్తి అయిన సందర్భంలో నేడు ఒక ప్రధాన దిన పత్రికలో నెల్లూరు జిల్లా నాయకులు కందుకూరు ను నెల్లూరు జిల్లాలో ఉంచే విధంగా ఒత్తిడి తెస్తున్నారు అని వార్తలు వచ్చిన నేపధ్యం లో ఈ ప్రాంత ప్రజల ఆకాంక్ష అయినటు వంటి కందుకూరు ను ప్రకాశం జిల్లా లో ఎటువంటి ఒత్తిడులకు లోనుకాకుండా కలపాలని కందుకూరు జే ఏ సి నాయకులు విజ్ఞప్తి చేశారు.కందుకూరు ప్రాంత ప్రజలు కందుకూరు ను ప్రకాశం జిల్లా కలుపుతాం అన్న ముఖ్యమంత్రి చంద్రబాబు, యువనేత లోకేష్, కందుకూరు శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ల హామీ మేరకు



ఎప్పుడూ లేని అత్యధిక మెజారిటీ తో కందుకూరు లో కూటమి ప్రభుత్వం కు పట్టం కట్టారని, అటువంటి కందుకూరు ప్రజల సెంటిమెంట్ ను గౌరవించి కందుకూరు ప్రజలకు మంచి చేయాలని కోరగా మీ విజ్ఞప్తిమేరకు ప్రభుత్వం మంచి నిర్ణయం త్వరలో తీసుకుంటుందని కలెక్టర్ తెలిపారు. దానికి ముందు స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం లో ఏ ఓ విజయ లక్ష్మి కి కూడా ఈ విషయమై వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో జే ఏ సి, తెదేపా, బీజేపీ, సిపిఐ, జనసేన పార్టీల నాయకులు బెజవాడ ప్రసాద్, పాలిటి కోటేశ్వరరావు, దామా మల్లేశ్వరరావు, ఘట్టమనేని హరిబాబు, చిలకపాటి మధుబాబు, గోకరాజు మదన్, చదలవాడ కొండయ్య, గోచిపాతల మోషే, చుండూరి శ్రీను, కొచ్చర్ల శ్రీనివాసులు, ఆనంద్, కొత్తూరి సుధాకర్, ఆత్మకూరి శేఖర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ఉత్తర్వులు ఖాతరు చెయ్యని అధికారులు.

- రెండవరోజు సైక్లోన్ సమావేశం.

**కనిగిరి : ప్రజలకు చేరువ**
కనిగిరి మండలంలో సైక్లోన్ సమావేశం కలెక్టర్ ఉత్తర్వుల ప్రకారం ఆదివారం జరగాల్సిందే. కానీ సోమవారం రోజు మొక్కుబడి గా మరియూ నామమాత్రంగా సమావేశం అధికారులు నిర్వహించారు. కలెక్టర్ ఉత్తర్వులను భేఖాతార్ చేసి గొల్లపల్లి చెరువును తనిఖీ చేయడంలో స్పెషల్ ఆఫీసర్ తో సహా ఎంపీడీఓ తహసీల్దార్ వారలు జాప్యం చేయడం జరిగింది. పీసీపల్లి మండలంలో తుపాన్ సమావేశం యధావిదిగా ఆదివారం జరిగింది. డివిజన్ స్థాయి కనిగిరి హెడ్ క్వార్టర్



లో అధికారులు నిమ్మకు నీరు యత్తినట్లు గా వ్యవహారించడం గమనార్హం. మండల పరిషత్ అధ్యక్షులు డి. ప్రకాశం గొల్లపల్లి చెరువు విషయమై సంబంధిత రెవిన్యూ అధికారితో సభలో హెచ్చరిక చేయడం జరిగింది. ఆ అధికారినుండి ఎలాంటి సమాధానం రాక పోవడం గమనార్హం. ప్రకాశం మాట్లాడు తుపాన్ విషయంలో అధికారులు జాప్యం చేయకూడదన్నారు. జిల్లా కలెక్టర్ రాజబాబు ఉత్తర్వుల ప్రకారం అధికారులు ఈ పాటికే ఫీల్డ్ మీదకు వెళ్లి తుపాన్ కారణంగా నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అంచనా వేయాలన్నారు. ముఖ్యంగా అంగనవాడి సిబ్బంది హెల్త్ డిపార్టుమెంటు గర్భ వతుల విషయంలో సకాలంలో వైద్యశాలకు తీసుకొని రావాలి. వారి భాద్యత. సచివాలయం ఉద్యోగులతో సహా అధికారులు అందరూ తుపాన్ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకో వాలని ఎంపీపీ డీ ప్రకాశం తెలిపారు. ముఖ్యంగా రావలసిన జెయి డీ ఇ సమావేశానికి రాకపోవడం గమనార్హం. మీడియా ప్రతినిధులకు సమావేశం గురించి తెలపక పోవడం గమనించగలరు. యమ్ డీ ఓ అబ్దుల్ ఖాదర్ తహసీల్దార్ నర్రా జయలక్ష్మి ఈ ఓ ఆర్ డీ మనోహరరావు స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ వారలు మొక్కుబడిగా సమావేశాన్ని పూర్తి చేసారు.

# అధికారులను మరియు మీడియాను తప్పుదోవ పట్టిస్తున్నవారపై చర్యలు తీసుకోవాలి

- చల్లగిరిగల భూ విషయంలో సిపియం నాయకులకుసంబంధం లేదు
- నూతన తహసీల్దార్ ను కలిసిన గుదే సునీత, పచ్చవ వెంకటేశ్వర్లు

**(కనిగిరి అక్టోబర్ 27 ప్రజలకి చేరువ)**
తప్పుడు పత్రాలతోటి అబద్ధపు మాటలతోటి మీడియాను అధికారులను తనకున్న రాజకీయ ఆర్థిక బలంతో దళారులను అడ్డుపెట్టుకొని అధికారులకు తప్పుడు పత్రాలు ఇస్తూ మీడియాను తప్పుదోవ పట్టిస్తున్న మక్కెన సుజాతపై రెవిన్యూ అధికారులు తగు చర్యలుతీసుకోవాలని గుదే సునీత తండ్రి పచ్చవ వెంకటేశ్వర్లు కోరారు.కనిగిరి కి వచ్చిన నూతన తహవీల్దారును కలిసి తమ భూ సమస్యపై ఆమెకు అర్జీ ఇచ్చారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సర్వే నెంబర్ 45 పూర్తి విస్తీర్ణం 17 ఎకరాల 65 సెంట్లు ఇందులో పచ్చవ లింగయ్య సుబ్బయ్య రామయ్య కుటుంబానికి 5 ఎకరాల 93 సెంట్లు కాగా 11 ఎకరాల 76 సెంట్లు పచ్చవ వెంకటేశ్వర్లు గుదే చెంచయ్య కుటుంబం హక్కు దారులుగా ఉ న్నారు. ఇందులో పచ్చవ వెంకటేశ్వర్లకు 8 ఎకరాల 82 సెంట్లు కు 1ఎ, 1బి పాస్ బుక్కు అటాచ్ కాపీలో హక్కుదారులు అయి ఉన్నారని తెలిపారు. చెంచయ్య కుటుంబానికి రెండు ఎకరాల 94 సెంట్లు హక్కు కలిగి ఉన్నారు. సర్వే నెంబరు 31 మొత్తం విస్తీర్ణం తొమ్మిది ఎకరాల 48 సెంట్లు కాగా పచ్చవ వెంకటేశ్వర్లు ఆరు ఎకరాల 32 సెంట్లు భాగం ఇందులో మూడు ఎకరాల 16 సెంట్లు అమ్మకం జరిగిందని మరో మూడు ఎకరాల 16 సెంట్లు హక్కు కలిగి ఉన్నారని సర్వే నెంబర్ 34/ఏ మొత్తం 12 ఎకరాలు కాగా ఇందులో మూడు ఎకరాల 46 సెంట్లు వెంకటేశ్వర్లు హక్కుదారు కాగా ఇందులో ఎకరా 72 సెంట్లు మొఖం జరిగిందన్నారు.మరో ఎకరా 72 సెంట్లు హక్కు కలిగి ఉన్నారని తెలిపారు.కనిగిరి పరిధిలో సర్వే నెంబరు 1000/1, 2 మొత్తం 9.52 ఎకరాలు కాగా ఇందులో ఉదయ సునీత ఆరెకరాల 32 సెంట్లు కాగా గుదే పెదసెంచురామయ్య, చిన్న చెంచురామయ్య లకు మూడు 18



సెంట్లు హక్కుదారులు అయి ఉన్నారు. ఈ వాస్తవాలు అన్నిటిని మక్కెన సుజాత మీడియతోపాటు అధికారులను సైతం తప్పుదోవ పట్టిస్తున్నారని వీరి వెనక రాజకీయ నాయకులు రియల్ ఎస్టేట్లు ఉండి కథ నడిపిస్తున్నారని వాస్తవాస్తవాలు తెలియాలంటే ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని పూర్తిస్థాయిలో సంబంధిత రికార్డులు ఆధారంగా పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. గత వారం రోజుల నుండి మక్కెన సుజాత మూడు పత్రికల ప్రతినిధులను అడ్డం పెట్టుకుని తప్పుడు ప్రచారం చేస్తుందని సిపిఎం పార్టీ నాయకులు ఇదంతా చేయిస్తున్నారని తప్పుడు ఆరోపణలు చేయడం తగదన్నారు. సమస్యలపై పనిచేసేది సిపియం నాయకులే ప్రజలకు సమస్యలు వస్తే సహజంగా సిపిఎం పార్టీ నాయకులు సహకారం కోరితే వారు సహాయ సహకారాలు ఇస్తారని ప్రజా సమస్యల మీద వారు నిరంతరం పనిచేస్తూ ఉంటారని తెలిపారు.ఆ క్రమంలో ఎవరు పోయినా సహాయపడతారని అంతమాత్రాన తప్పు చేయటం చేయించడం బాధ్యత తీసుకోరని వారిపై లేనిపోని నిందలు వేస్తూ ప్రచారం చేయటం తగదన్నారు. ఇప్పటికైనా తప్పుడు పద్ధతులు మానుకొని సక్రమంగా నీతి నిజాయితీగా ఉండాలని కోరారు. ఇప్పటికైనా మక్కెన సుజాత మరియు వారి వెనుక ఉన్నటువంటి రాజకీయ నాయకులు రియల్ ఎస్టేట్ ల పై తగు చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని వెంకటేశ్వర్లు కోరారు

## నేడు పాఠశాలలకు, జూనియర్ కళాశాలకు సెలవు :జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాలి

**నెల్లూరు,: ప్రజలకి చేరువ**
'మోంధా' తుఫాను నేపథ్యంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఈ నెల 28న మంగళవారం అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలలు, అంగన్వాడీ పాఠశాలలకు, అలాగే అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, జూనియర్ కళాశాలకులి సెలవు ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.
ఈ ఉత్తర్వులను అన్ని రకాల పాఠశాలలు, జూనియర్ కళాశాలల యాజమాన్యాలు విధిగా అమలుచేయాలని కలెక్టర్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా తుఫాన్ కారణంగా జిల్లాలో ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన ప్రజలను కోరడం జరిగింది. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగిన సహాయ సహకారాలు అందించడానికి మీ పరిధిలో ఉండే అధికారులు ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటారని ఆయన అన్నారు.



## మండలంలో పర్యటించిన స్పెషల్ ఆఫీసర్

## తుఫాన్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : స్పెషల్ ఆఫీసర్ సువార్త ఎంపిడిఓ సుజాత

**పొన్నలురు : ప్రజలకి చేరువ**
మండలంలోని ఉప్పలదిన్నె గ్రామ పంచాయతీ లో సోమవారం మండల స్పెషల్ ఆఫీసర్ సువార్త పర్యటించారు. పాలేరు వాగు సమీపంలో ఉన్న ఎస్టీ కుటుంబాలను కలిసి మెంథా తూఫాన్ గురించి వారికి అవగాహన కల్పించి , వారిని గ్రామములో గల ప్రభుత్వ పాఠశాలలో పునరావాసం కేంద్రాన్ని ఏర్పటు చేసి వారందరిని తరలించాలని సూచించారు.తుఫాన్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పునరావాస కేంద్రంలో ఉన్నవారికి ఇటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు ఏర్పాటు చేయాలని సిబ్బందికి సూచించారు. ఉపాధ్యాయులు, రెవిన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. ప్రజల్లో భయాన్ని పోగొట్టి భరోసా కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు రవి చంద్రబాబు ,సార్ ,హరిబాబు ఎంపీడీవో సుజాత, పంచాయతీ కార్యదర్శి అబ్దుల్ బారి,రమణమ్మ, గీత, నారాయణ ఉన్నారు





# తుఫాన్ తగ్గేవరకు అధికారులంతా అప్రమత్తంగా ఉండాలి

- ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలి
- పునరావాస కేంద్రాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి
- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి
- మొంథా తుఫానుపై ప్రకాశం, విశాఖ జిల్లాల కలెక్టర్లతో మంత్రి డా.స్వామి సమీక్ష

**ప్రకాశం / తూర్పు నాయుడుపాలెం : ప్రజలకు చేరువ**
తుఫాన్ తగ్గేవరకు అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ, విశాఖ జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు. సోమవారం నాడు మొంథా తుఫానుపై ప్రకాశం, విశాఖ జిల్లాల కలెక్టర్లతో మంత్రి డా.స్వామి సమీక్షించారు. కలెక్టర్లతో మంత్రి టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి తుపాన్ ప్రభావాన్ని, అధికార యంత్రాంగం ఏర్పాట్లు మంత్రి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తుఫానుపై సీఎం చంద్రబాబు నాయుడు నిరంతరం సమీక్షిస్తున్నారు. తుఫాన్ తగ్గేవరకు అధికారులంతా అప్రమత్తంగా ఉండాలి.
ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలి. అంటువ్యాధులు ప్రబలకుండా ఆరోగ్యశాఖ తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. పునరావాస కేంద్రాల్లో ప్రజలకు నీరు, ఆహారం, పాలు అవసరమైన మెడిసిన్ అందుబాటులో ఉంచాలి. వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని మంత్రి కలెక్టర్లను ఆదేశించారు.ప్రజలు అవసరమైతే తప్ప బయటకు రావద్దని, జాగ్రత్తగా ఉండాలని
మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి సూచించారు.



# మొంథా తుపానుపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- ప్రజల భద్రతను ప్రధాన లక్ష్యంగా తీసుకుని మున్సిపాలిటీ అధికారులు పనిచేయాలి
- మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

**కనిగిరి.: ప్రజలకు చేరువ**
మొంథా తుపాను ప్రభావం దృష్ట్యా,ఎటువంటి ప్రాణ,ఆస్తి నష్టం సంభవించకుండా పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలోని మున్సిపల్ చైర్మన్ ఛాంబర్ లో ఆయన ఓ ప్రకటన చేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ వాతావరణం సమాచారం మేరకు ఈ నెల 27నుండి 29 వరకు భారీ వర్షాలు కురిచే అవకాశముందన్నారు.భారీ వర్షాలు కారణంగా ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరుగకుండా పట్టణ ప్రజలందరు జాగ్రత్త వహించి అప్రమత్తంగా ఉండాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటకు వెళ్లాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.పట్టణంలో ఏదైనా ఇబ్బంది జరిగినట్లయితే వెంటనే మా దృష్టికి తీసుకువస్తే అధికారులు దగ్గరకు తీసుకు వెళ్లి సమస్యలు పరిష్కరిస్థామన్నారు.భారీ వర్షాలు కారణంగా మున్సిపల్ అధికారులు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సమన్వయం చేసుకుంటూ సజావుగా ఉండి సహాయ చర్యలు తీసుకోవాలని అదేశించ్చారు.

